## అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు

గుత్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా

గుత్తి పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో ఆయన పేరుపై ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్మృతి వనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా, మాజీ సర్పంచ్ హుస్సేన్ పీరా, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేష్, తదితరులు ప్రాంగణంలో మొక్కలు నాటారు. అక్షయ తృతీయను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్, కోశాధికారి సత్య రంగయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గోపా జగదీష్, చైర్మన్ జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు జయలక్ష్మి, నాయకులు శబరి వరప్రసాద్, కాసుల సుబ్బయ్య, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు మాకం శ్రీకాంత్, కిషోర్, నాగ సుదర్శన్, రాధాదేవి, కృష్ణవేణి గీతా వాణి వెంకటేష్ ,మహేష్, మల్లికార్జున ,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ నడిబొడ్డున గొయ్యి ఇక్కట్లలో వాహనదారులు

గుత్తి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



గోతిలో ఆటో ఇరుక్కున దృశ్యం

గుత్తి పట్టణంలోని అమృత్ టాకీస్ సమీపంలో రద్దీగా ఉండే కటిక బజార్ కు వెళ్లే దారిలో ఓ డ్రైనేజీ సంబంధిత మ్యాన్ హోల్ కు మూత లేకపోవడంతో ప్రజలు ,వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ఆ గొయ్యిలో పడి, గాయాల పాలయ్యారు. బుధవారం తాజాగా ఆటో ప్రమాదవశాత్తు ఆ గోతిలో ఇరుక్కుంది. అదృష్టవశాత్తు ప్రయాణికుల కు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. తక్షణం మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకొని ఆ మ్యాన్ హోల్ పై మూతను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ నజీర్, ఫయాజ్ భాష తదితరులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారాన్ని చైర్మన్ వన్నూరుబీ, కమీషనర్ జబ్బార్ మియా దృష్టికి తీసుకెళ్లగా యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే మ్యాన్ హోల్ పై మూతను ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు.

## వివిధ శుభ కార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



వధువరులను ఆశీర్వదిస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి బసవ జయంతిని అక్షయ తృతీయ మంచి రోజు కావడంతో మండలంలో వివిధ శుభకార్యాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. అగళి ఆర్‌కె కళ్యాణ మండపంలో డీలర్ రాజు అల్లుడు రంగనాథ్,పూలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రంగారెడ్డి కుమార్తె కవిత వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. పూలపల్లి గ్రామంలో ఆర్‌జి హళ్లి గ్రామాల్లో నూతన గృహ ప్రవేశాలకు హాజరై సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొన్నారు. అదే విధంగా రొళ్ల, లక్ష్మి ప్యాలెస్ నూతన వధువరులను ఆశీర్వదించారు. రొళ్ల మండలంలో నూతనంగా గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షులు సుడిగాలి పర్యటన చేశారు. మంచి రోజు కావడంతో వివాహాలతోపాటు గృహప్రవేశాలు నూతన గృహ నిర్మాణాలకు పూజలు నిర్వహించారు. సదరు కార్యక్రమంలో గుండుమల బిజీగా గడిపారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జయరామ్, నియోజకవర్గం తెలుగుదేశం బిసిసెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, టిపొడి రాజన్న, మాజీ ఎంపిపిలు తిమ్మప్ప, నరసింహప్ప, బసవరాజు, ఎస్‌బిఐ మంజునాథ్, సర్పంచురంగయ్య, ఎంపిటిసి మంజుళ చంద్రప్ప, జయరామ్, కరియన్న, మాజీ సర్పంచు లింగరాజు, సర్పంచు ముద్దరాజు, ఎంపిటిసి సురేష్ రంగారెడ్డి, శ్రీనివాసాచార్య, గోవిందప్ప మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, మాజీ మండల ఉపాధ్యక్షులు మల్లేష్, పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

అగళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



బసవన్నను అలంకరించిన దృశ్యం

బసవన్న జయంతి వేడుకలను అగళి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పురాతన బసవన్న గుడిలో బసవన్న మూల విరాట్‌ను వివిధ రూపాలలో అలంకరించారు. స్వామి వారి మూల విరాట్‌తోపాటు ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరంచారు. వివిధ రకాల పూలతో స్వామిని చూడ ముచ్చటగా అలంకరించారు. మహిళలు ప్రత్యేకంగా బసవన్న స్వామికి దీపాలను పట్టారు. భక్తులు బసవన్న జయంతిని గురించి చరిత్రను గురించి ఒకరికొకరు చర్చించుకున్నారు. గ్యారగొండన పల్లిలో సైతం పురాతన బసవన్న దేవాలయంలో బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి మూల విరాట్‌ను వివిధ రూపాల్లో అలంకరించారు. గ్రామం మొత్తం మేళ తాళాలతో బసవన్నను ఊరేగించారు. స్వామికి ప్రత్యేకంగా హారతులు పట్టారు. అగళి బసవన్న గుడిలో భక్తులకుఅన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. అలాగే గ్యారగొండనపల్లిలో సైతం అన్న ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

## వైభవంగా బసవ జయంతి వేడుకలు

అమరాపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త



బసవణ్ణ చిత్రపటానికి విశేష పూజలు దృశ్యం

మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో బుధవారం వీరశైవ సంఘం ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాయక యోగి బసవన్న చిత్రపటానికి విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ సంఘం అధ్యక్షుడు శివకుమార్, డాక్టర్ బసవరాజు, ఆరాధ్య, హరీష్ ,సుధా, మంజునాథ్ మరియు వీరశైవ యువక సంఘం సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంతోపాటు బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరశైవ సంఘం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ బసవ జయంతి ఉత్సవాల్లో భాగంగా4వతేదీ ఆదివారం బసవన్న దేవాలయం నందు రథోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్డిటిని కాపాడుకుందాం ఉమ్మడి జిల్లాను రక్షించుకుందాం

### రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు

బత్తలపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు



ఆర్ డి టికి మద్దతుగా ఒక్కటైన వివిధ పార్టీల నాయకులు

కరువు పీడత జిల్లాలో పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించిన ఆర్డిటి సంస్థకు నిధులు ఆగిపోవడంతో సంస్థ కార్యాచరణ ఆగిపోయిందని, సంస్థను రక్షించుకునే బాధ్యత ఉమ్మడి అనంతపూరం జిల్లా ప్రజానీకంపై ఉందని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు ముక్తకంఠంతో నినదించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాలు, వివిధ పార్టీలకి సబంధిచిన నాయకులు సేవ్ ఆర్డిటి అనే నినాదంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ రెన్యువల్ చేయకపోవడం వల్ల ఆర్డిటికీ నిధులు లాగిపోవడం జరిగిందని, అందరం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దూర్మార్గపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ కొనసాగించే విదంగా పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. ప్రభుత్వం లు చేయని పనులు సైతం ఆర్థిటి సంస్థ చేసిందన్నారు. ఫాదర్ విన్సట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల వెలుగు కోసం ఎంతో పాటుపడ్డారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి నిధుల విడుదల విషయంలో స్పందించని పక్షంలో రాబోవు కాలంలో ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళతామన్నారు. అదే విదంగా బత్తలపల్లిలో 10,000 మందితో సేవ్ ఆర్డిటి అనే నినాదంతో ర్యాలీనిర్వహించనున్నట్లు వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వాల్మీకి సంఘం రాయలసీమ ఇన్చార్జ్ బోయ సాంబశివ, పామాల రమేష్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ సాకే రాంప్రసాద్, బీఎస్పీ ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దండోరా లక్ష్మన్న, ఎస్టి సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీకాంతమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు గురు, ఏకలవ్య సంఘం నాయకులు తిరుపాల్, వెంకటరమణ, రెడ్డి సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ చైతన్య రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు లోకేష్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిన్న కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరైన పాటరాక ఆలయ భూముల వేలం వాయిదా

### -మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామన్న ఈవో

ఉరవకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

సరైనపాటరాకపోవడంతో ఆలయభూముల కౌలువేలాలు వాయిదా పడ్డాయి. వజ్రకరూరులోని జనార్ధన వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం జనార్ధనవెంకటేశ్వరస్వామి, జనార్ధనఆంజినేయస్వామి,చెన్నకేశవ ఆంజినేయ స్వామి దేవాలయాలకుచెందిన 110.67ఎకరాలభూములను ఏడాది కాలానికి కౌలుకు ఇవ్వడానికి యాడికికార్యనిర్వహణ అధికారి పి.దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో వజ్రకరూరు సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగడాల క్రిష్ణయ్య ఆధ్వర్యంలో వేలాలు జరుగగా సర్పంచ్ మోనాలిసా పాల్గొన్నారు. అయితే వేలంలో సరైన పాట రాకపోవడంతో వేలంను వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మళ్లీ వేలం ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని ఈవో అంగడాల క్రిష్ణయ్య తెలిపారు.

## వానవోలు పొలాల్లో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ప్రోగ్రాం.

గోరంట్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త





పొలాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

వర్షా కాలం ముందు పొడి విత్తనాలు దుక్కిలో చల్లడం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయని డి ఆర్ సి ఏడిఏ సనావుల్లా సూచించారు. బుధవారం ఉదయం గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామంలో రైతు గుడిబండ శంకర పొలంలో ప్రీ మాన్సున్ డ్రై సోయింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏడిఏమాట్లాడుతూ దుక్కిలో అయిదురకాలప్రధాన పంటలతో పాటు 20 రకాల వివిధ పంటల గింజలను కలిపి చల్లలన్నారు. తొలకరి వర్షం కురిసిన వెంటనే విత్తనాలు మొలకెత్తడంతో పాటు సూక్ష్మజీవులు సంఖ్య పెరగటం ,నేల తేమ ఉండటం,నేల ఆరోగ్యంగా ఉండటం ,రైతుకు ఆదాయంగా వుంటుందన్నారు. అలాగే భూసార ఆధారిత ఎరువుల వాడకం పథకం కింద మట్టి నమూనాల సేకరణ విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె సిబ్బంది, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగించవద్దు

బత్తలపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

గ్రామంలో ఎవరైనా కుల వివక్ష చూపినా, ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినా వెంటనే ఫిర్యాదు చేయాలని తాసిల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అప్పారాచెరువు గ్రామం ఎస్సీ కాలనీలో తాసిల్దార్ స్వర్ణలత, ఎస్సై సోమశేఖర్లు సివిల్ రైట్స్ డే ఏర్పాటు చేసి కాలనీ లో సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు తెలుసుకొని వాటిని కార్యాలయానికి వస్తే పరిస్కారం చేస్తామని వివరించారు. అంతేకాక ప్రతి ఒక్కరూ తమ హక్కుల గురించి తెలుసుకొని ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో మీ స్వేచ్ఛా జీవితానికి భంగం కలిగించే వ్యక్తుల గురించి, కులం పేరుతో దూషించిన, మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన పోలీస్ ల దృష్టి కి తెచ్చిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రతి ఒక్కరూ ఎస్సీ, ఎస్టీ చట్టాల గురించి తెలుసుకొని ఉండాలని, మహిళల భద్రతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, గ్రామ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యం మేరకు కూలీలకు పనులు కల్పించాలి

### -సమీక్షా సమావేశంలో డ్వామా పీడీ సలీం భాషా

ఉరవకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శివప్రసాద్



హాజరైన ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది

నిర్దేశించిన లక్ష్యం మేరకు కూలీలకు పనులు కల్పించాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాషా సూచించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో జరుగుతున్న ఉపాధిహామీపనులపై సమీక్షా సమావేశం జరుగగా ఆయనతోపాటు డ్వామా ఏపీడీ విజయ్‌కుమార్, ఎంపీడీవో బి.రవి ప్రసా ద్, గుంతకల్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ సలీంభాషా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో లక్ష్యాల మేరకు ఫారమ్‌పాండ్లు, పశువుల నీటి తొట్టెలునిర్మాణం పూర్తి చేయాలన్నారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు వచ్చే కూలీలకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఈ-శ్రమ్ కార్డు బీమాకార్డుల గురించి తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఉరవకొండ, వజ్రకరూరు ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు విమల, లక్ష్మీకాంతబాయి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొన్న ఘటనలో గాయపడ్డ రిటైర్డ్ ఎస్ఐ గోవిందప్ప మృతి

### గోరంట్ల మండలం గుంతపల్లి వద్ద గత శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం.

గోరంట్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త



రిటైర్డ్ ఎస్సై గోవిందప్ప (ప్రొఫైల్ ఫోటో)

రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ కొత్తచెరువుకు చెందిన గోవిందప్ప రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సలు పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకెళితే మృతుడు గోవిందప్ప గోరంట్ల మండలంలో సొంత పనులు ముగించుకొని స్వగ్రామమైన కొత్తచెరువుకు తిరిగి వెళుతుండగా మండలంలోని గుంతపల్లి వద్ద గత శనివారం గోవిందప్ప ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడి బెంగళూరు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన గోవిందప్ప గతంలో గోరంట్ల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గాను ఏఎస్ఐ గాను విధులు నిర్వహించారు. గుంతపల్లి వద్ద జరిగిన ప్రమాదంపై గోరంట్ల పోలీస్స్టేషన్లో కేసు నమోదైన విషయం తెలిసిందే.

## ప్రజలకు సేవ చేసినప్పుడే ఉద్యోగికి మంచి గుర్తింపు డిఎల్‌పిఓ

అమరాపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు బుధవారం మండల ఉప అభివృద్ధి అధికారి నాగమని పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పెనుగొండ డిఎల్పిఓ శివ నారాయణ రెడ్డి, ఎంపీడీవో రామారావు, జడ్పిటిసిస్వారక్క,ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, గుడిబండ ఈఓఆర్‌డి నాగరాజు నాయక్, ఎంపిటీసీలు నారాయణగౌడ్, కెంచప్పలుపాల్గొన్నారు. ఈసందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసినప్పుడే ఉద్యోగులకు మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. ఈవో ఆర్డీగా అమరాపురం మండలంలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన నాగముని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసి మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో పంచాయతీరాజ్ సిబ్బంది నడిచి ప్రజలకు నిత్యం సేవ చేయాలని కోరారు. అనంతరం నాగముని దంపతులకు పూల మాలలతో పాటు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నందు సర్పంచులు జితేంద్ర ,గోవిందప్ప ,రామన్న, ఈరన్న, చిత్తన్న, గ్రామ కార్యదర్శి లు నరేష్ బాబు, ఈరన్న, సుధాకర్, మనోహర్ శర్మ ,ఈరకరియప్ప, జీవరత్నం, మహేష్, గౌరమ్మ, నాగవేణి తదితరులు మరియు సన్మాన గ్రహీతనాగముని కుటుంబ సభ్యులు ,స్నేహితులు పాల్గొన్నారు.

## అబ్దుల్ భాషా సేవలు అభినందనీయం

### - పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభలో గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

మున్సిపల్ కార్యాలయంలో కరెంటు సూపరిండెంట్ గా పనిచేసిన జి.అబ్దుల్ బాషా సేవలు అభినందనీయమని గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అబ్దుల్ బాషా పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభకు నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అబ్దుల్ బాషా నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన నిర్వహణా నైపుణ్యం, సమస్యలపై ఆయనకున్న అవగాహన, తోటి ఉద్యోగుల పట్ల కలుపుగోలుతనం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అంటే కొంత భావోద్వేగం ఉంటుందన్నారు. మిగతా శేషజీవితం కుటుంబ సభ్యులు, మనవళ్లు, మనవరాళ్ల తో ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ భవాని, టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుజరి మహమ్మద్ ఖాజా, కమిషనర్ నయీమ్ అహ్మద్, మేనేజర్ రాధా, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సత్తార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఎర్రి స్వామి, రామాంజనేయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



అబ్దుల్ బాషాను సన్మానిస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి

## వైభవంగా బసవేశ్వర జయంతి

### -ఆలయంలో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం
### -ఎడ్లబండ్లలో బసవేశ్వరుడి చిత్రపటం ఊరేగింపు
### -హాజరైన ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి ఆశీస్సులు అందుకొంటున్న భక్తులు

లింగాయత ధర్మ ప్రారంభకులు, వీరశైవ సమాజ వ్యవస్థాపకుడు జగజ్యోతి శరణు బసవేశ్వరుని 894వ జయంతి వేడుకలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ బుధవారం ఉరవకొండ పట్టణంలో గాంధీ బజారులోగల పేట బసవేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు మఠం ధనుంజయస్వామి, మల్లికార్జునస్వామి, పంపాపతిస్వామి, ధనుంజయస్వామి, పర్వతయ్యస్వామి పట్టణ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగగా గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరశైవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతోత్సవాల్లో భాగంగా ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మధ్యాన్నం వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లలో బసవేశ్వరుడి చిత్రపటాన్ని, బసవన్న విగ్రహాన్ని కొలువుదీర్చి పట్టణ వీధుల్లో మేళతాళాల నడుమ భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాయత పెద్దలు మాట్లాడుతూ లింగాయత ధర్మము గురు బసవేశ్వరుడి ద్వార కర్నాటక రాష్ట్రంలో 12 శతాబ్ధంలో ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు పాల్తూరు శంకర్, సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్, తిప్పేస్వామి, వీరేష్‌కుమార్, బసవరాజు, రుద్రప్ప, భువనగిరి తిప్పేస్వామి, గంగాధర, బసవరాజు, నిరంజన్, వీరేష్‌స్వామి రైతులు గురికాల గోవిందు, కాశీ, వన్నూరుస్వామి, రవి, గణేష్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారిగా సంపత్ కుమార్ నియామకం

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్ (ఫైల్ ఫోటో)

శ్రీసత్యసాయిజిల్లా విద్యుత్‌శాఖ ఎస్సీగా సంపత్‌కుమార్ నియమితులయ్యారు. తిరుపతిలో విద్యుత్ శాఖలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్ కుమార్ ను ప్రభుత్వం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీగా నియమించింది. ఇక్కడ ఎస్సీగా పనిచేస్తున్న సురేంద్రబాబు బుధవారం పదవి విరమణ పొందారు. శ్రీ సత్య సాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ గా నియమితులైన సంపత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించనునట్టు ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## శ్రీ సాయిలక్ష్మి హ్యాండ్ లూమ్స్‌ను ప్రారంభించిన పరిటాల సిద్ధార్థ

అనంతపురం రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



నూతన శ్రీ సాయిలక్ష్మి హ్యాండ్ లూమ్స్ షాపును ప్రారంభిస్తున్న పరిటాల సిద్ధార్థ.

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్‌లో రాప్తాడు నియోజకవర్గం యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు, స్థానిక టిడిపి నాయకుడైన బిల్లా నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి లక్ష్మి హ్యాండ్ లూమ్స్ షాపును, అదేవిధంగా గృహాన్ని బుధవారం రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత కుమారుడు, యువ నాయకుడైన పరిటాల సిద్ధార్థ నియోజవర్గ,మండల, స్థానిక నాయకులతో కలిసి నూతన షాపును ప్రారంభించి ఈ నూతన హ్యాండ్ లూమ్స్ షాపు దిన దిన అభివృద్ధి చెంది వ్యాపారం బాగా జరిగి మూడు పూలు ఆరు కాయలుగా ముందుకు సాగాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగుతుందన్నారు. పార్టీకి చెందిన బిల్లా నాగరాజు నూతన హ్యాండ్ లూమ్స్ షాపును ప్రారంభించడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ, మండల, స్థానిక టిడిపి నాయకులతో పాటు, కార్యకర్తలు, యాదవ కుటుంబ సభ్యులు, అనేకమంది స్థానిక కుటుంబాలు హాజరయ్యారు.

## గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ

గుడిబండ ఏప్రిల్ 30 ప్రభాతవార్త



గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

మండల పరిధిలోని దేవరహట్టి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్రశేఖర్ గృహ ప్రవేశం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్రశేఖర్ వారికి శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే చిత్రశేఖర్ దంపతులకు మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇంచార్జ్‌లు లక్ష్మీనరసప్ప, భీమరాజు, మైనారిటీ నాయకుడు షబ్బీర్, లాయర్ శివకుమార్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏవో రాంప్రసాద్ పై ఉదాసీన వైఖరి సరికాదు

గుంతకల్లు,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా పారిశుధ్య కార్మికులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఏవో (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) రాంప్రసాద్ పై ప్రభుత్వం ఉదాసీన వైఖరి సరికాదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అనేక ఆరోపణలు మూట కట్టుకున్న రాం ప్రసాద్ పై క్రమశిక్షణ చర్యలను పెండింగ్ లో ఉంచుతూ ఆయనను ఈనెల 25న బదిలీ చేయడం అనేక ఆరోపణలకు తావిస్తోందన్నారు. మూడుసార్లు విచారణ కమిటీ బృందాలు సమగ్ర విచారణ అనంతరం కూడా ఆయనపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మహిళల మీద లైంగిక వేధింపులకు పాల్పడిన అధికారిని మరింత ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# ఆర్డీటీ సేవలు ఆగకుండా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ

## - అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి - జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అంశం వివరించిన ఎమ్మెల్యేలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో విస్తృతంగా సేవలందిస్తున్న ఆర్డీటీ కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్టు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. బుధవారం జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, పరిటాల సునీత, సురేంద్రబాబు, బండారు శ్రావణిలతో కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లారు. విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆర్డిటి సంస్థ అంశంపై ఎమ్మెల్యేలతో కలిసి వినతిపత్రం అందించారు. ఆర్డీటీ అందిస్తున్న సేవలు, ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి ఎమ్మెల్యేలు వివరించారు. కచ్చితంగా దీనిపై కేంద్రంతో మాట్లాడుతామని ఒక లేఖ కూడా రాస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఆర్డీటీ సంస్థకు ఎలాంటి ఇబ్బంది రానివ్వమన్న అంశాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి ఢిల్లీకి కూడా వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించినట్టు తెలిపారు. జిల్లాకు వరంగా ఉన్న ఆర్డీటీ సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ విషయంలో ఇంత సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## - ప్రథమ చికిత్సా కేంద్రాల్లో కేవలం ప్రథమ చికిత్సను మాత్రమే అందించాలి
## - ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌ను ఆదేశించిన ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్



హాజరైన ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్(ఆర్ఎంపీలు పిఎంపీలు

పామిడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్(ఆర్ఎంపీలు, పిఎంపీలు) ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ హెచ్చరించారు. మండల పరిధిలోని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ బుదవారం ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్ఎంపీలు పిఎంపీలు)తో సమావేశాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్సా కేంద్రాల్లో కేవలం ప్రథమ చికిత్స, గాయాలకు కట్టు కట్టుట, వ్యాధులు రాకుండా సలహాలు, సూచనలు, చికిత్సకు వెళ్ళవలసిన ప్రభుత్వాసుపత్రికి వెళ్ళాలని సూచించాలని ఇదేక్రమంలో ప్రథమ చికిత్సా కేంద్రం రిజిస్ట్రేషన్ నెంబర్, ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ శిక్షణ పొందిన ధృవీకరణ పత్రము, కాలుష్య నివారణ, రోగుల పేర్లతో కూడుకున్న రిజిష్టర్, బయోమెడికల్ వేస్టేజ్, ప్రాంగణం యొక్క పరిశుభ్రత, సమయపాలన వంటి ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. ఎలాంటి ద్రావ ణాలు, సూదిమందులు ఎక్కించకూడదని, ప్రసవాలు, అభార్షన్లు చేయకూ డదని, ఎటువంటి ఆపరేషన్లు చేయరాదని, అడ్మీ షన్లు చేసుకుని అత్యవసర సేవలు అందించకూడదని, స్టెరాయిడ్లు, మత్తు మందులు, యాంటీబ యాటిక్ ఇవ్వకూడదని, ఎలాంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయకూడదు సూచి ంచకూడదని, వ్యాధులకు సంబందించి ఏవైనా ఫిర్యా దులు ఉన్నట్లైతే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (08554 -277058)కి తెలియజేయాలని వివరించారు.

ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీష నర్స్(ఆర్ఎంపీలు పిఎం పీలు) వారి పేరు ముందు డాక్టర్ అని వేసుకోరాదని, ప్రథమ చికిత్సా కేంద్రం బోర్డు మాత్రమే ఉండాలని అందులో బెడ్లు ఉండకూడదని ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే ఉపేక్షించేది లేద న్నారు. ఈసమావేశంలో పిహెచ సి సూపర్‌వైజర్లు శ్రీరాంరెడ్డి, సుధాకర్, ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్ఎం పీలు పిఎంపీలు) తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు మానవ జీవితంలో భాగం కావాలి

## - జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్



మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా.గేయానంద్



శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మానవుని నిత్య జీవితంలో పుస్తకాలు ఒక భాగము కావాలని అప్పుడే మనము వైజ్ఞానిక సమాజాన్ని నిర్మించుకో గలమని మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జెవివి పుస్తక వారోత్స వాల చివరి రోజు బుధవారం టవర్ క్లాక్ దగ్గర ఏర్పాటు చేసిన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఈరోజు ప్రముఖ సాహిత్యవేత్త మనం శ్రీశ్రీగా పిలుచుకునే శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి. ఒకప్పుడు కవిత్వం, సాహిత్యం అంటే వ్యక్తిగతమైనదిగా భావించేవారు. అలాంటి సాహిత్యంతో సమాజాన్ని మేల్కొల్పిన మహానుభా వుడు ఆయన. కావున సాహిత్య పఠనంలో శ్రీ శ్రీని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నాటి తరం గొప్ప గొప్ప నాయకులందరికీ కూడా శ్రీరంగం శ్రీనివాసరావు స్ఫూర్తి అని, ఆయన రచనలే గొప్ప నాయకులను తయారు చేశాయన్నారు. ప్రతి కుటుంబంలో కూడా పుస్తకాల కోసం ఒక ప్రత్యేక ర్యాకులు ఏర్పాటు చేసుకోవడం వల్ల మన ఇంటిల్లిపాదికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మన మిత్రులకు, ఇతరులకు పుస్తకాలను కానుకలుగా ఇవ్వాలని అలాంటి మార్పు కోసం మనమంతా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. దిగిరాను దిగిరాను దివి నుంచి భువికి అంటూ ఆకాశమార్గంలో విహరించే తెలుగు సాహిత్యాన్ని నేలపై విహరింప చేసిన మహాకవి శ్రీశ్రీ అని ఆయన జయంతి రోజు పుస్తక ప్రదర్శన ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఎస్కే యూనివర్సిటీ తెలుగు అధ్యాపకులు నానీల నాగేంద్ర తెలియచేశారు. సమాజంలో మన విలువను పెంచాలన్న మంచి గుర్తింపు ఇవ్వాలన్న అది పుస్తకం వల్లే సాధ్యమవుతుందని దీన్ని మనమంతా గ్రహించాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీశ్రీ చిత్ర పటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాము, జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్, జిల్లా నాయకులు గాంగే నాయక్, విరుపాక్షి, రోగప్ప నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామిరెడ్డి కె.వీరరాజు నాయకులు తిరుపాలు, రామకృష్ణ, ముత్యాలు, ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బాబ్జాన్, ఎర్రిస్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ట

అనంతపురం వైద్యం ఏప్రిల్ 30 ప్రభాతవార్త

అక్షయ తృతీయ ను పురస్కరించుకొని జ్ఞాన సాగర దత్తాం జనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట ఘనంగా ముగిసింది బుధవారం అనంతపురం నగరం వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి మైసూరు దత్తపీఠం నుండి బాలస్వామి విజయానందతీర్థుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం సాగింది మధ్యాహ్నం మైసూరు దత్తాత్రేయ పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట పూర్ణాహుతి మహా కుంభాభిషేకం నిర్వహించారు అనంతరం సాగిన అనుగ్రహభాషణంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న అనిస్థితి భయాందోళన పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు తెహల్గామ్ దాడి దురదృష్టకరమని భారతీయులందరూ ఐక్యంగా ఉండి శాంతి సౌభ్రాతృత్వాలను నెలకొల్పాలని సూచించారు. అదేవిధంగా కులమతాలు జాతి విభేదాలు విడనాడి ఏకమై దేశ స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కోరారు అదేవిధంగా అక్షయ తృతీయ గురించి చెబుతూ అక్షయ తృతీయ నాడు బంగారు కొనుగోలు చేయాలని వాటిని దాచుకోవాలని చెడు సాంప్రదాయం విడనాడి పుణ్యం దాచుకోవాలని సూచించారు అనంతరం ఆయన స్వయంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరించండి

## - వైసీపీ శ్రేణులకు జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం - జగన్మోహన్‌రెడ్డిని కలిసిన యువజన విభాగం నేత చుక్కల సూరి

పామిడి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమిపై అధైర్యపడవద్దని ఓటమి గెలుపుకు నాంది అంటూ భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరించాలని వైసీపీ శ్రేణులకు ఆపార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అనంతపురం జిల్లా వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన పామిడి పట్టణానికి చెందిన చుక్కల సూరి స్థానిక నాయకులు పెద్దకాలువ వినోద్, శివరాథోడ్‌లతో కలిసి బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చుక్కల సూరికి అభినందనలు తెలుపుతూ పామిడిలో పార్టీ కార్యకళాపాలు, నాయకుల పనితీరుపై ఆరా తీశారు. ఎన్డీఏ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారితో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే మన వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని చాటిచెబుతూ భవిష్యత్తులో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.



.జగన్మోహన్‌రెడ్డిని కలిసిన చుక్కల సూరి

గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నైరు తీరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకే శవరెడ్డి నాయకత్వంలో మరోసారి గుంతకల్లుపై వైసీపీ జెండాను ఎగుర వేసి మిమ్మల్ని (జగన్మోహన్‌రెడ్డి) తిరిగి ముఖ్య మంత్రిగా చేయటానికి సైనికుల్లా ముందుకెళ్తామని ఆయనకు తెలియజేసినట్లు చుక్కల సూరి వెల్లడించారు.

# పశువుల నీటి తొట్టెల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం

కూడేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కూడేరు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద శివాలయం దగ్గర ఉన్న గోశాల వద్ద, అంతరగంగరోడ్డులో ఉన్న బాట వెంకటేశులు తోట దగ్గర కొత్తగా నిర్మాణం చేపడుతున్న పశువుల నీటి తొట్టెల నిర్మాణ భూమి పూజ కార్యక్రమనికి డ్వామా పిడి సలీమ్ బాషా, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ, హాజరయ్యారు. తర్వాత కార్యక్రమంలో మహిళా రైతు వెంకటలక్ష్మి పొలంలో చేపట్టిన పారం ఫండ్ పనిని పిడి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ విజయ్ కుమార్, ఎంపీడీవో కుళ్ళాయి స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు బాట వెంకటేశులు, జయప్రకాష్‌గౌడ్, బొమ్మయ్య, సన్నిరప్ప నారాయణస్వామి, బొమ్మినేని చంద్ర, గొల్లవెంకటేశులు యాదవ్, యడమల ధనుంజయ, స్టోర్ డీలర్ శివ, చిన్న ఈశ్వరయ్య, అంకె బీమన్న, శ్రీధర నాయుడు, కదిరెప్పగారి వెంకటేశులు, పిశ్రీనివాసులు, ముత్యాలు, సంగప్ప, నారాయణ స్వామి వారు, ఉపాధి హామీ సిబ్బంది ఈసీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు అనిల్ కుమార్, కోమల, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, కూడేరు రైతులు ప్రజలుపాల్గొన్నారు.

# సింహాచలం ఘటనపై జగన్ రాజకీయం తగదు పోతుల లక్ష్మీనరసింహులు.

అనంతపురం, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త బ్యూరో)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన గోడ కూలిన ఘటనలో మృతి చెందిన విషయంపై రాజకీయం చేయడం దురామ్రర్గం అని ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు ధ్వజమెత్తారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఘటనకు చింతిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్ధరాత్రి నుండి మంత్రులను పంపి పర్యవేక్షణ చేయడం, దానికి బాధ్యులైన వారిని శిక్షిస్తామని తెలిపారన్నారు. వైసిపి పాలనలో తిరు మల తిరుపతి లడ్డును అపవిత్రం చేసింది నిజం. కాదా అని ప్రశ్నిం చారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని అన్నారు. వైసిపి నేతల మాటలను నమ్మేస్థితిలో లేరన్నారు. చెత్త రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

# యువత స్థానిక సంస్థలకు సిద్ధంగా ఉండాలి

## - జేఏసీ నేత అమర్ యాదవ్



ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ అనంతపురం శాఖ అమర్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

రాబోయే ఆరు నెలల కాలంలో స్థానిక సంస్థలు ఎన్నికలు జడ్పిటిసి, ఎంపిటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ పదవులకు యువతి, యువకులు పోటీ చేసి నవ్యాంధ్ర ప్రజలకు కొత్త రాజకీయాలను రుచి చూపించాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో స్టూడెంట్ జేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో అమర్‌యాదవ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలం కావస్తున్న ఎన్నికల సమయంలో యువతకిచ్చిన హామీల నెరవేర్చలేదన్నారు. నామినేటెడ్ పదవుల్లో యువతకు 30 శాతం అవకాశం కల్పిస్తానని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని యువతకు ఎక్కడ నామినేటెడ్ పదవుల్లో 30 రిజర్వేషన్ కల్పించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు యువతీ యువకులు సమస్యలను తమ పిల్లల సమస్యగా భావించి యువకులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్, భరత్, గోవర్ధన్, మురళి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో మృతి చెందిన టీడీపీ నాయకుని కుటుంబానికి శ్రీధర్ చౌదరి పరామర్శ

కూడేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొర్రకోడు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు ఏకిల ప్రకాష్ నాయుడు గుండెపోటుతో మంగళవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి బుధవారం ప్రకాష్ నాయుడు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రకాష్ నాయుడు మరణం పార్టీకి తీరని లోటని గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్న అతను దూరం అవడం చాలా బాధకరం అన్నారు.

# శింగనమల నూతన వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం - సమగ్ర శిక్ష ఏపీసీ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

శింగనమలలో విద్యార్థినుల కోసం నూతనంగా నిర్మించిన వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. గతంలో ఉన్న వసతిగృహాన్ని రూ.19 లక్షల సమగ్ర శిక్ష నిధులతో ఆధునికరించి విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించారు. శింగనమల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు అనుబంధంగా ఉండే ఈ వసతి గృహంలో 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు 110 మంది విద్యార్థినులు ఉండేందుకు సౌలభ్యం ఉంది. 27 విశాలమైన గదులతో పాటు, డైనింగ్ హాలు, మరుగుదొడ్లు, క్రీడామైదానం వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. ఇందులో ప్రవేశం పొందిన వారికి ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించబడతాయి. కావున విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముంటిమడుగు కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శింగనమల టిడిపి నేతలు



ముంటిమడుగు కేశవరెడ్డిని సన్మానిస్తున్న టిడిపి నేతలు

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఏడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా నియమితులైన ముంటిమడుగు కేశవరెడ్డిని బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో శింగనమల టిడిపి నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శుభాకాం క్షలు తెలిపిన వారిలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, గోరంట్ల మారుతినాయుడు, పెరవళి చిదానం దనాయుడు, చిన్న నాగముని, గుర్రం లక్ష్మినారాయణ, ఆకులేడు నాగభూ షణం, చెన్నయ్య, పెరవళి సర్పంచు రాజు, మట్లగొంది నాగేంద్ర, చిన్న జలాలపురం పెద్దన్న, సుంకన్న, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు - ఎంఈఓ నరసింహరాజు




ఎంఈఓ నరసింహ రాజు (ఫైల్‌ఫోటో)

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

శింగనమల మండల పరిధిలో 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శింగనమల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిమెల గ్రామంలో ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ నరసింహరాజు తెలిపారు. బుధవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ.. 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నేటి నుంచి 18వ తేది వరకు శింగనమల, తరిమెల పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరు కావాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు.

# యాక్షన్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు

## - ఎంపిడిఓ భాస్కర్



ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలల స్వప్నం 2047 విజన్‌పై యాక్షన్‌ప్లాన్ తయారు చేసేందుకు ప్రత్యేక సెల్, జిల్లాలోని ప్రతి నియోజకవర్గ, మండల కేంద్రం నుంచి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన ప్రత్రిక సమావేశంలో మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లోని మండల కేంద్రంలోని ఎంపిడిఓతో కలిపి ఐదు మంది సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 5, 6వ తేదిల్లో వీరికి జిల్లా కేంద్రంలోని డిపిఆర్‌సిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈఓఆర్డి వెంకటలక్ష్మి బదిలీ :

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓఆర్డిగా విధులు నిర్వహిస్తున్న వెంకట లక్ష్మి పదోన్నతిలో భాగంగా ఎంపిడిఓగా సత్యసాయి జిల్లాకు బదిలీ అయినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు.

# ఆర్డిటి సేవలు ఎనలేనివి

## - పునరుద్ధరించాలంటూ మాజీ సైనికుల సంఘం నేతలు




నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ సైనికుల సంఘం నేతలు

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో

అత్యంత వెనుకబడిన జిల్లా, కరువు జిల్లాగా పేరొందిన అనంతపురం జిల్లాను ఆదుకోవడానికి 1969 లో ఆర్.డి.టి అనే స్వచ్ఛంద సంస్థ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ఎన్నో కార్యక్రమాలను మొదలుపెట్టారు. తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాల్లో దాన్ని విస్తరించి అభివృద్ధి చేయడం జరిగింది. ఇప్పుడు దాదాపు ప్రతి సంవత్సరం 500 కోట్ల బడ్జెట్‌తో అనేక సంక్షేమ కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్నారు. వాటిని కొనసాగించాలంటే ఎఫ్.సి.ఆర్.ఏను కేంద్ర ప్రభుత్వం నవీకరణ చేయవలసి ఉంటుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకారం అందించి తగిన చర్యలు తీసుకుంటేనే నవీకరణ జరుగుతుంది. కాబట్టి ఈ నవీకరణను త్వరగా చేపట్టాలని మాజీ సైనికులందరూ ముక్తకంఠంతో అనంతపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కి ఎదురుగా ఉన్న ఫెర్రర్ విగ్రహానికి పూలమాలవేసి తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ టీ.తిమ్మారెడ్డి, మహమ్మద్ ఇర్షాద్, సార్జంట్ రాంగోపాల్, పి.సిద్ధన్న, ఎం నరసింహులు, ఎస్.కాజా మొహిద్దీన్, పెంచలయ్య, గొల్ల ఈశ్వరయ్య ,ఈ.రంగారెడ్డి, వీరాచారి, బి.ఏ.హుస్సేన్ బాలస్వామి, బండి వెంకటరమణ, ఆర్.ఎస్ నాగరాజు, హుస్సేన్ భాష, అబ్దుల్ రజాక్, అబూ సలేహా, మహమ్మద్ గౌస్, ఎం.సుబ్బరాజు, సోహెల్ నూర్ తదితర మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ఆర్డిటి సేవలను యదావిధిగా కొనసాగించండి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

జిల్లాలో అనేక రకాలుగా సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రస్తుతం పేదలకు అందిస్తున్న ఆర్డిటి సేవలు అగిపోయే ప్రమాదం ఉందని, స్థానిక ప్రజలు, నాయకులు వినిపతిపత్రం అందజేయగా, బుధవారం జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలతో కలిసి శింగనమల ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్డిటి సేవలను యదావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఆర్డిటి సేవలు జిల్లాలో కొనసాగే విధంగా చూస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# సేవ్ ఆర్డిటి సేవ్ ఎడ్యుకేషన్ ఆర్డిటి సెట్ ను కొనసాగించేలా ప్రభుత్వం భాధ్యత తీసుకోవాలి




నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఆర్డిటి సంస్థకు సంబంధించిన ఎఫ్‌సిఆర్ఎల్‌ను రెన్యువల్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ.. వెనుకబడిన, అత్యంత కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో 1960లో విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటి సంస్థను స్థాపించారని అన్నారు. అప్పటి కరువు పరిస్థితులు చలించిపోయిన ఫెర్రర్ ఏ ప్రభుత్వాలు చేయలేనంతగా విద్యలోనూ వైద్యంలోనూ వ్యవసాయంలోనూ వెనుకబడిన జిల్లాకు వెన్నుదన్నుగా నిలబడ్డాంన్నారు. తన సొంత దేశమైనా స్పెయిన్ నుంచి ఫండ్‌ను సేకరించి నిస్వార్థంగా ఈ కరువు నేలపై ఖర్చు చేశారన్నారు. కానీ స్వచ్ఛంద సంస్థలు ఎక్కడో వేరే దేశం నుంచి వచ్చి ఈ దేశంలో సేవ చేస్తున్న ఇటువంటి సంస్థలను ప్రోత్సహించేది పోయి అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. వెంటనే ఆర్టిటి సంస్థకు సంబంధించి ఎఫ్‌సిఆర్ఎల్ రెన్యూవల్ చేసి వారి నుంచి వచ్చిన నిధులను పేద ప్రజలకు ఖర్చు పెట్టేలా చేయాలని అన్నారు. లేని పక్షంలో అనేక ఉద్యమాల ద్వారా ఆర్డిటి సంస్థ కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భీమేష్, ఎస్ఎఫ్ఐ నగర్ నాయకులు నాగభూషణ్, సోము, విజయ్, సాయి, అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో బాల్యవివాహాలు అరికడదాం



బాల్యవివాహాల పై పోస్టర్‌ను విడుదల చేస్తున్న అదికారులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 30ప్రభాతవార్త

అక్షయ తృతీయ సందర్బంగా బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించేందుకు జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖమహిళాశిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.నాగమణి ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ కొండమీదరా యస్వామి దేవాలయంలో బుదవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్బంగ పలువురు మాట్లడుతూ బాల్య వివాహాల నిషేదచట్టం, బాల్య వివాహాల నిలుపుదల నిబందనలు 2023 జీవో నంబర్ 31,39 వంటి ముఖ్య అంశాల పై వివరమైన సమాచారం అందించబడింది. బాలల పై లైంగిక దాడులు, వాటి నివారణ పద్దతుల పై కూడ చర్చించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు కి చెందిన సోషల్ వర్కర్ టి.వసంతలక్ష్మి, రెడ్స్ స్వచ్ఛంద సభ్యులు, ఆలయ ప్రదాన అర్చకులు లక్ష్మియ్యశాస్త్రి, దినేష్‌శాస్త్రి, పోలీసుసిబ్బంది, గ్రామస్తులు తితిరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ అనుమానితుల ఇళ్ళ తనిఖీ



అనుమానితుల ఇళ్ళను తనిఖీ చేస్తున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 30 ప్రభాతవార్త

న్నాటు సారా తయారీ చేస్తున్నారని అనుమానితుల ఇళ్లను ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు చేశారు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలం డీకే తండా ముట్టాల గ్రామాలలో అనుమానితుల ఇల్లును కులంకషంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ నాటు సారా తయారీ అమ్మకం మానుకోవాలని ఇతర వృత్తులలో కొనసాగాలని వారికి సూచించారు. ఈ దాడుల్లోఎస్.ఐ. జాకీర్ హుస్సేన్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం



పూజల్లో పాల్గొన్న గ్రామపెద్దలు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని కోటగడ్డ శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు గ్రామపెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకారం చుట్టారు. గ్రామపెద్దలు, ఆలయ కమిటీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు బొడ్డు శివశంకర్, బొడ్డు నాగరాజు, మిట్టపల్లి నరసింహారెడ్డి, వెంగలశెట్టి మునెప్ప, పిఈటి గోపినాథ్, హెడ్‌కానిస్టేబుల్ కెఎస్ఎస్ గౌడ్, బొడ్డు జయన్న, రిటైర్ట్ తెలుగు పండింట్ రామచంద్రారెడ్డి, పిన్ని నరసింహబాబు, అంజినప్ప, రిటైర్డ్ ఎంఈఓ నరసింహులు, అరవింద్, సతీష్, నరేష్, జస్వంత్ తదితరుల ఆధ్వర్యంలో వేదపడింతుల మంత్రోచ్ఛారణలతో భూమి పూజలు జరిపించారు. రామాలయం భూమి పూజ, ఇతర ఆరంభ పూజలు తమ కుటుంబ సభ్యులతో జరిపించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామపెద్దలకు బొడ్డు భాస్కర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను కమిటీ సభ్యులు అందచేశారు. ఇదే సందర్భంలో ఆలయ అభివృద్ధి పనులకు పలువురు దాతలు విరాళాలు అందించారు. మార్కెట్ అంజికిష్ట సోదరులు రూ 75116, వెంకటరమణ రూ 50001, నాగభూషణం రూ 10116 విరాళంగా అందిచి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు అభినందనలు తెలియచేశారు. స్వామి వారి కృపా కటాక్షములు ఎళ్లవేళలా మీపై ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జునరెడ్డి, జెరిపిటి అంజినప్ప, రాజారెడ్డి, టీచర్ నాగరాజు, రెడ్డెప్ప, అంజి, కిష్ట, వాసు, నాగరాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

